క్లుప్తంగా

రైతులను విడుదల చేయాలి

నిజామాబాద్ సిటీ: గద్వాల జిల్లా జోగులాంబ మండలం పెద్ద ధన్వాడలో ఇథనాయిల్ ఫ్యాక్టరీని నిరసిస్తూ ఆందోళన చేసిన రైతులను ప్రభుత్వం జైళ్లో పెట్టిందని, వారందరినీ వెంటనే విడుదలచేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూరు భూమయ్య డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు దేశెట్టి సాయిరెడ్డి, ఎర్రన్న, సాయిలు, పర్వన్న, పోచన్న ఉన్నారు.

వివేక్‌వెంకటస్వామికి మంత్రి పదవిపై హర్షం

నిజామాబాద్‌నాగారం: రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామికి కాబినెట్ మినిస్టర్ ఇచ్చినందుకు జిల్లా మాలమహానాడు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ప్రెసిడెంట్ ఖర్గె, ఏఐసీసీ నాయకులు, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌కు జిల్లా మాలమహానాడు అధ్యక్షుడు చొక్క దేవిదాస్ కృతజ్ఞతలు తెలిపారు.

పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలి



నిజామాబాద్ రూరల్ : పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే మంజూరు చేయాలని రూరల్ మండల కార్యదర్శులు కోరారు. ఈమేరకు వారు సోమవారం జిల్లా కేంద్రంలోని రూరల్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాంనా రాయయణకు వినతిపత్రం అంజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిధులు మంజూరు చేసి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. నూతనంగా తెచ్చిన ఫోటో హాజరు నిబంధన ఇబ్బందిగా మారిందన్నారు. అలాగే ఖమ్మం జిల్లాలో సోమవారం జీపీ కార్యదర్శి బానోతు సోనాలి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.

ఇందల్వాయి : పంచాయతీ కార్యదర్శులపై పని భారాన్ని తగ్గించాలని ఎంపీడీవో అనంత్‌రావుకి మండల పంచాయతీ కార్యదర్శులు వినతి పత్రం అందించారు. అలాగే రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం రామచంద్ర బంజారా పంచాయతీ కార్యదర్శి సోనాలికి నివాళులు అర్పించారు.

కాంట్రాక్ట్ రద్దు చేయాలి

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఔట్ సోర్సింగ్ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్‌తోపాటు వేతనాలు చెల్లించడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్న కార్తికేయ సెక్యూరిటీ ఏజెన్సీ కాంట్రాక్ట్‌ను రద్దుచేయాలని బహుజన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ బీఎల్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని అసిస్టెంట్ లేబర్ కమిషనర్ సమక్షంలో సోమవారంఆయన అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్‌తో ప్రత్యేక సమావేశం నిర్వహించి, మాట్లాడారు. ప్రభుత్వం ఎస్ఎల్‌జీ గ్రూప్‌లను ప్రోత్సహించాలన్నారు. ఏఎంసీ జయకుమార్, నాయకులు రాజేందర్, కొమ్ము రాహుల్, మురళి, సంపత్, స్వామి ఉన్నారు.

ఎస్టీలకు కేబినెట్‌లో ప్రాధాన్యం ఇవ్వాలి

నిజామాబాద్‌నాగారం: రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్‌లో ఎస్టీలకు ప్రాధాన్యం కల్పించాలని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బంజారా సదర్ సంఘం జిల్లా అధ్యక్షుడు రాజు నాయక్ అన్నారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఎస్టీలకు కేబినెట్‌లో సముచిత స్థానం కల్పించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బంజారాలకు సరైన హోదా కల్పించి ఎస్టీల అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. నాయకులు రాజు నాయక్, మోహన్ నాయక్, కైలాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపిక

సిరికొండ: జాతీయ స్థాయి బేస్‌బాల్ ఇండియా–2025 కప్ పోటీలకు సిరికొండ సత్యశోధక్ పాఠశాల(నిజామాబాద్ పైరేట్స్) జట్టు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రావుట్ల నర్సయ్య సోమవారం తెలిపారు. ఈ నెల 11నుంచి 15వరకు బెంగళూరులో జరిగే పోటీల్లో వీరు పాల్గొంటారని తెలిపారు. జట్టు సభ్యులు నరేందర్, శ్రీహిత్‌రెడ్డి, శ్రీకాంత్, శరత్‌చంద్ర, తిరుపతి, సాత్విక్, జశ్వంత్, మనోజ్, హేమంత్, రిత్విక్, సాయిసృజన్, సుమిత్ సోమవారం బెంగళూరుకు పయనమవడంతో పాఠశాలలో వారిని అభినందించారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

ధర్పల్లి: మండలంలోని వాడి గ్రామంలో పలు బాధిత కుటుంబాలకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను సోమవారం కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. నాయకులు గంగారెడ్డి, వెంకట్‌రెడ్డి, సాయిలు భాస్కర్ పాల్గొన్నారు.

సిరికొండ: మండలంలోని తాళ్లరామడుగులో పలు బాధిత కుటుంబాలకు సోమవారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బాకారం రవి పంపిణీ చేశారు. నాయకులు సంతోష్, శ్రీనివాస్, నరేష్, శశికిరణ్ పాల్గొన్నారు.

రివర్షన్ ఇవ్వకుండా విభజన చేయాలి

- టీజీఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ రవీందర్‌కు ఈఈ జేఏసీ నాయకుల వినతి



ఎస్ఈ రవీందర్‌కు నోటీస్ అందజేస్తున్న ఈఈ జేఏసీ నాయకులు

సుభాష్‌నగర్ : టీజీఎన్‌పీడీసీఎల్ డిచ్‌పల్లి డివిజన్ విభజనలో భాగంగా ఓ అండ్ ఎం కార్మికులను రివర్షన్ ఇవ్వకుండా విభజన చేయాలని ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ (ఈఈ జేఏసీ) చైర్మన్ రఘునందన్ డిమాండ్‌చేశారు. ఈమేరకు సోమవారం ఈఈ జేఏసీ ఆధ్వర్యంలో ఎస్ఈ రాపెల్లి రవీందర్‌ను కలిసి నోటీసులు ఇచ్చారు. ఈసందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ.. డిచ్‌పల్లి డివిజన్ విభజనలో భాగంగా ఓ అండ్ ఎం కార్మికుల విభజనలో జాప్యం జరుగుతుందన్నారు. ఎన్నో రోజుల నుంచి పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్లను కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం ఇచ్చిందని, ఇప్పుడున్న పరిస్థితుల్లో రివర్షన్ ఇచ్చి విభజన చేస్తే ఎందరో కార్మికులు ప్రమోషన్ లేకుండానే రిటైర్డ్ అవుతారని తెలిపారు. విభజన తేదీ సోమవారం నుంచి తీసుకుని అందరికీ న్యాయం చేయాలని కోరారు. లేదంటే ఈఈ జేఏసీ ఆధ్వర్యంలో అన్ని సంఘాలు కలిసి ఈ నెల 16నుంచి నిరసన కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఈఈ జేఏసీ కన్వీనర్ శ్రీనివాస్, కో కన్వీనర్ తోట రాజశేఖర్, మల్లేష్, గంగారాం నాయక్, సురేష్, రాజేందర్‌రెడ్డి, కాశీనాథ్, బాలేష్‌కుమార్, శానం శివకుమార్, మన్మోహన్, శ్యాంకుమార్, నగేష్, చంద్రశేఖర్, రాజేందర్ పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి



కాల్పోల్‌లో దరఖాస్తులను పరిశీలిస్తున్న ఆర్డీవో రాజేంద్రకుమార్

మోపాల్ : భూ సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిజామాబాద్ ఆర్డీవో రాజేంద్రకుమార్ సూచించారు. మండలంలోని కాల్పోల్‌లో సోమవారం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సును ఆర్డీవో పరిశీలించారు. దరఖాస్తులు ఎన్ని వచ్చాయి.. ఎలాంటి సమస్యలపై దరఖాస్తులు వస్తున్నాయి.. తదితర వివరాలను తహసీల్దార్ రామేశ్వర్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భూ సమస్యలు ఉన్న ప్రజలు సదస్సుల్లో దరఖాస్తులను అందజేయాలన్నారు. వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేసి, ప్రభుత్వ సూచనల మేరకు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. మోపాల్‌లో జరిగిన రెవెన్యూ సదస్సులో డీటీ సరిత దరఖాస్తులు స్వీకరించారు. ఆర్ఐ రాజేశ్వర్, ఏఆర్ఐ, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

హాస్టల్ వసతి కల్పించండి

నిజామాబాద్‌అర్బన్: ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు హాస్టల్ వసతి కల్పించాలని ప్రిన్సిపాల్ బుద్ధిరాజ్ సోమవారం కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతుకు వినతిపత్రం అందజేశారు. నగరంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఇంగ్లీష్ మీడియం, తెలుగు మీడియం, ఉర్దూ మీడియం, ఒకేషనల్ గ్రూపులలో సుమారు 1200 మందికి పైగా విద్యార్థినులు విద్యను అభ్యసిస్తున్నారన్నారు, విద్యార్థినుల ఇబ్బందుల దృష్ట్యా వారికి కళాశాల పక్కన ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టల్‌లో వసతి కల్పించాలని కోరారు. ఇదివరకే జిల్లా ఇంటర్ విద్యా అధికారికి కూడా వినతి పత్రం అందజేసినట్లు ప్రిన్సిపాల్ తెలియజేశారు.

పారిశుధ్య పనుల్లో కార్మికులు జాగ్రత్తగా ఉండాలి



నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్య పనులు చేసే కార్మికులు జాగ్రత్తగా ఉండాలని సీడీఎంఏ ప్రత్యేక బృందం అధికారులు సూచించారు. జిల్లా కేంద్రంలోని న్యూ అంబేడ్కర్ భవన్‌లో సోమవారం నగర మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు సీడీఎంఏ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పారిశుధ్య పనులు చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలన్నారు. ప్రమాదం జరిగితే నష్టపరిహారం పొందేవిధానం కూడా తెలియజేశారు. అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ జయకుమార్, శానిటరీ సూపర్‌వైజర్ సాజిద్ అలీ, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ప్రభుదాస్, సాల్మన్‌రాజు, సునీల్, శ్రీకాంత్, జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

టీయూసీఐ మహాసభలను విజయవంతం చేయాలి

జక్రాన్‌పల్లి : జిల్లాకేంద్రంలో ఈనెల 21, 22 తేదీల్లో నిర్వహించనున్న టీయూసీఐ (ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా) రాష్ట్ర ప్రథమ మహాసభలను విజయవంతం చేయాలని యూనియన్ నాయకులు కోరారు. ఈమేరకు సోమవారం జక్రాన్‌పల్లిలో మహాసభల వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. నాయకులు ముత్తెన్న, దేవారం, కిషన్, పార్వ గంగాధర్, ఉప్పలపల్లి సాయిలు, అనిల్ కుమార్, గంగాధర్, నజీర్, నిఖిల్ పాల్గొన్నారు.

ఖరీఫ్ సాగుకు సన్నద్ధం

- నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో లక్షా 24వేల ఎకరాల్లో పంటల సాగు

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్) : ఈసారి ముందస్తు వర్షాలు కురుస్తుండటంతో అన్నదాతలు వానాకాలం (ఖరీఫ్) సాగుకు సిద్ధమవుతున్నారు. రూరల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో రైతన్నలు పొలం పనుల్లో బిజీబిజీగా మారారు. పది రోజుల నుంచి దుక్కులు దున్నుతూ పంట భూములను చదును చేస్తున్నారు. సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులను సమకూర్చుకుంటున్నారు. భూసారం పెంచడానికి పంట భూముల్లో ఎరువులు, నల్ల మట్టిని పోసుకుంటున్నారు. వరికి కావాల్సిన నారు మడులను సిద్ధం చేసుకుంటున్నారు.

ఎత్తిపోతలు, చెరువులు, కుంటల నీరే ఆధారం

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని డిచ్‌పల్లి, ఇందల్వాయి, నిజామాబాద్ రూరల్, మోపాల్, ధర్పల్లి, సిరికొండ, జక్రాన్‌పల్లి మండలాల్లో ఈ ఖరీఫ్ సీజన్‌లో సుమారు లక్షా 24వేల ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతాయని వ్యవసాయాధికారులు అంచనా ప్రణాళిక తయారు చేశారు. ఈ పంటల సాగు అవసరాలకు అనుగుణంగా విత్తనాలు, ఎరువుల కోసం వ్యవసాయాధికారులు ఉన్నతాధికారులకు నివేదికలను పంపించారు. నియోజకవర్గంలో ప్రధానంగా రామడుగు ప్రాజెక్టుతోపాటు చెరువులు, కుంటలు, ఎత్తిపోతల ఆధారంగా పంటలు సాగు చేస్తారు. డిచ్‌పల్లి మండలంలో నిజాంసాగర్ కాలువ ఉంది. వీటికిందనే ఎక్కువగా సాగు విస్తీర్ణం ఉంది. వర్షాలు సరిపడ పడి రామడుగు ప్రాజెక్టుతోపాటు చెరువులు, కుంటలు నిండితే ఆశించిన స్థాయిలో పంటలు సాగవుతాయి. భూగర్భ జలాలు పెరిగితే బోరు బావుల కింద కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంటలు సాగవుతాయని రైతులు పేర్కొంటున్నారు.

అందుబాటులో ఎరువులు, విత్తనాలు..

రబీ ముగియడంతో రైతులు రానున్న ఖరీఫ్ సీజన్‌కు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు అనే నినాదంతో క్షేత్ర స్థాయిలో గ్రామాలకు వెళ్లి ఏ నేలలో ఏ పంటలు వేయాలో రైతులకు సలహాలు ఇస్తున్నాం. అవసరమైన విత్తనాలు, ఎరువులు నివేదికలు తయారు చేసి ఉన్నతాధికారులకు పంపించాం. అన్ని మండలాల్లో సరిపడేంత ఎరువులు అందుబాటులో ఉన్నాయి.

–శ్రీకాంత్, ఇన్‌చార్జి ఏవో, డిచ్‌పల్లి

రూరల్ నియోజకవర్గంలో పంట సాగు వివరాలు (ఎకరాలలో)..

మండలం	వరి	మక్క	సోయాబీన్	పసుపు
ధర్పల్లి	19,701	500	304	178
ఇందల్వాయి	14,550	200	125	44
సిరికొండ	28,399	517	251	285
డిచ్‌పల్లి	20,271	075	090	000
జక్రాన్‌పల్లి	13,429	4,530	350	1,351
మోపాల్	15,068	260	75	02
నిజామాబాద్ రూరల్	13,094	000	000	000

ఘనంగా మడేలయ్య ఆలయ వార్షికోత్సవం



డిచ్‌పల్లి: మండలంలోని ఘన్‌పూర్‌లో సోమవారం రజక సేవా సంఘం ఆధ్వర్యంలో మడేలయ్య ఆలయ నాలుగో వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అర్చకులు ప్రదీప్ దేశ్‌పాండే, ప్రవీణ్ దేశ్‌పాండే, దేశ్‌పెద్ది దేవీదాస్‌రావు నేతృత్వంలో యజ్ఞం నిర్వహించారు. మడేలయ్య, అమ్మవారి విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. రజక సంఘ ప్రతినిధులు సాయిలు, బొల్లారం రమేష్, కొందూరు సాయిలు, రవీందర్, గంగాధర్, సుమన్, సాగర్, రవి, శ్రీనివాస్, తిరుపతి పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య





ముదక్‌పల్లిలో ప్రభుత్వ బడుల గురించి ప్రచారం నిర్వహిస్తున్న టీచర్లు.. నగరంలోని కోటగల్లీలో..

మోపాల్: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మధ్యాహ్న భోజనం, పాఠ్యపుస్తకాలు ఉచితంగా అందిస్తున్నారని ఉపాధ్యాయులు అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం బడిబాట కార్యక్రమం కొనసాగింది. ఈసందర్భంగా ప్రభుత్వ టీచర్లు, మహిళా సంఘాల సభ్యులు, వీడీసీల ప్రతినిధులు ఇంటింటికీ తిరుగుతూ బడుల్లో ప్రభుత్వ సౌకర్యాలను తల్లిదండ్రులకు వివరించారు.

నిజామాబాద్ అర్బన్: నగరంలోని కోటగల్లీలో సోమవారం స్థానిక జీపీఎస్ కోటగల్లీ పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. టీచర్లు ఇంటింటికీ తిరుగుతూ పాఠశాలల్లో ప్రభుత్వ సౌకర్యాలను తల్లిదండ్రులకు వివరించారు. పది మంది పిల్లలను గుర్తించి కోటగల్లీ పాఠశాలలో నమోదు చేసుకున్నారు. హెచ్ఎం రామచందర్ గైక్వాడ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

విద్యుత్ షాక్‌తో గేదె మృతి

ఇందల్వాయి: మండలంలోని లోలం గ్రామానికి చెందిన నేత్కూరి శేఖర్‌కి చెందిన పాడి గేదె పొలం వద్ద ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. గేదె విలువ సుమారు రూ.55 వేలు ఉంటుందని, విద్యుత్ శాఖ తమకు పరిహారం చెల్లించి ఆదుకోవాలని బాధితుడు వేడుకున్నారు.

ఇంటిపై దాడి చేసిన పలువురి రిమాండ్

ఇందల్వాయి: సిర్నాపల్లి గ్రామానికి చెందిన పలువురు యువకులు ఆదివారం రాత్రి అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఇంటిపై దాడి చేసి కుటుంబసభ్యులను గాయపర్చడమే కాకుండా ఇంట్లో వస్తువులని ధ్వంసం చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని సోమవారం యువకులను రిమాండ్‌కి పంపినట్లు ఎస్సై సందీప్ తెలిపారు. విషయం తెలుసుకున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు కులాచారి దినేశ్ ఇందల్వాయి పోలీస్ స్టేషన్‌కి చేరుకొని ఏసీపీ వెంకట రాజారెడ్డితో మాట్లాడారు. ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేయకుండా యువకులపై కేసులు పెట్టడం సరికాదని అన్నారు.

ఆదర్శ పాఠశాలలో ఆన్‌లైన్ తరగతులు

సిరికొండ: మండల కేంద్రంలో గల పీఎంశ్రీ ఆదర్శ పాఠశాల/కళాశాలలో ఈ విద్యా సంవత్సరం నుంచి 6వ తరగతి నుంచి ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఖాన్ అకాడమీ ద్వారా గణితం, సామాన్య శాస్త్రంలో ఆన్‌లైన్ తరగతులను ప్రారంభిస్తున్నట్లు ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్‌రెడ్డి తెలిపారు.ఇంటర్ విద్యార్థులకు రెగ్యులర్ తరగతులతో పాటు 'ఫిజిక్స్ వాలా' ద్వారా ఆన్‌లైన్ తరగతులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. సంగీతంపై మక్కువ కలిగిన పిల్లలకు ప్రత్యేక సంగీత వాయిద్య పరికరాలపై అవగాహన కలగజేస్తు సంగీత నైపుణ్యాలను నేర్పించనున్నట్లు తెలిపారు. వివరాలకు పాఠశాలలో హెచ్ఎంను సంప్రదించాలని తెలిపారు.

డ్రంకెన్‌డ్రైవ్ కేసులో పలువురికి జైలు

ఖలీల్‌వాడి: నగరంలో పోలీసులు ఇటీవల నిర్వహించిన డ్రంకెన్‌డ్రైవ్ తనిఖీల్లో 33 మంది మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. వారికి సోమవారం నగరంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జహాన్ ఎదుట హాజరుపర్చారు. వారిలో 30మందికి జడ్జి రూ. 57వేల జరిమానా విధించగా, ఇద్దరికి మూడు రోజుల జైలు, ఒకరికి రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు పోలీసులు తెలిపారు.

మోపాల్: మండలకేంద్రంలో ఇటీవల వాహనాలను తనిఖీ చేయగా, రెండు డ్రంకన్‌డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలు పాటించని 45 మందికి రూ.6వేల జరిమానాలు విధించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారిపై ప్రత్యేక కేసులు నమోదు చేశామని ఎస్సై యాదగిరిగౌడ్ తెలిపారు.

డిచ్‌పల్లి సీఐగా వినోద్

డిచ్‌పల్లి: డిచ్‌పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా కందరి వినోద్‌ను నియమిస్తూ మల్టీజోన్–1 ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు డిచ్‌పల్లి సీఐగా పనిచేసిన కొంక మల్లేష్‌ను ఐజీ ఆఫీస్‌కు అటాచ్ చేశారు. ఆయన స్థానంలో ట్రాన్స్‌కోలో ఉన్న వినోద్‌ను డిచ్‌పల్లికి బదిలీ చేశారు.

జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక

డిచ్‌పల్లి: మండలంలోని సుద్దపల్లి గురుకుల బాలికల పాఠశాల/కళాశాల విద్యార్థిని శైలు జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ నళిని సోమవారం తెలిపారు. ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఆమె ప్రతిభ కనబరిచి, జాతీయస్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. విద్యార్థినిని ఉపాధ్యాయులు అభినందించారు.

నేటి చిత్రం



సిరికొండ సమీపంలో రోడ్డుపై ప్రమాదకరంగా ఉన్న గుంత

రోడ్డుపై గుంతలను పూడ్చండి

సిరికొండ : మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి వెళ్లే మార్గంలో పలుచోట్ల రోడ్డుపై గుంతలు ఏర్పడటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. సిరికొండ సమీపంలో కల్వర్టు వద్ద, ప్రధాన రహదారిపై పలుచోట్ల తారు, కంకర లేచిపోయి గుంతలు ఏర్పడ్డాయి. అధికారులు స్పందించి గుంతలను పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు.

–ఋక నవీన్, కొండూర్ గ్రామం, సిరికొండ మండలం

మాకు ఫొటో పంపండి

మీ ప్రాంతంలో నెలకొన్న సమస్యను, ఫొటోను మాకు వాట్సాప్‌లో పంపించండి. ప్రచురించి అధికారుల దృష్టికి తీసుకెళ్తాము. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాము.

నిజామాబాద్ అర్బన్ - 95531 30597 | నిజామాబాద్ రూరల్ - 97053 46541

నగరంలోని హోటళ్ల తనిఖీ



టిఫిన్ సెంటర్‌కు జరిమానా విధిస్తున్న అధికారులు

నిజామాబాద్ సిటీ: మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అపరిశుభ్ర హోటళ్లల్లో బల్దియా అధికారులు తనిఖీలు నిర్వహించారు. జిల్లాకేంద్రంలోని వినాయక్‌నగర్, ఖిల్లా చౌరస్తాలోని పలు హోటళ్లను సోమవారం అధికారులు పరిశీలించారు. వినాయకనగర్‌లోని మణికంఠ టిఫిన్ సెంటర్ అపరిశుభ్ర కిచెన్, నిషేధిత ప్లాస్టిక్ బ్యాగ్‌లు వాడుతుండటంతో రూ.7వేల జరిమానా విధించారు. ఖిల్లా చౌరస్తాలోని ఓ టీ హోటల్ అపరిశుభ్ర పరిసరాల్లో ఉండటంతో రూ.2వేల జరిమానా విధించినట్లు ఏఎంసీ జయకుమార్ తెలిపారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ సాజిద్ అలీ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సునీల్, జవాన్లు ఉన్నారు.

వానొస్తే.. రోడ్లపై నిలుస్తున్న నీరు



ఇందల్వాయి బస్టాండ్ సమీపంలో రోడ్డుపై నిలిచిన నీరు



ఇందల్వాయి: వానాకాలం వచ్చిందంటే చాలు ఇందల్వాయి మండల కేంద్రంలోని రహదారులు అధ్వానంగా మారుతున్నాయని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోని రైల్వేగేటు, బస్టాండ్, ఫ్లైఓవర్, ఆటో స్టాండ్ వద్ద ఇలా ఎక్కడ చూసిన రోడ్లపై గుంతల్లో వర్షపు నీరు భారీగా నిలుస్తోంది. దీంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను పంచాయతీ కార్యదర్శికి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పరిష్కారం కావట్లేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలుక కోరుతున్నారు.

యానంపల్లిలో సంత ప్రారంభం

డిచ్‌పల్లి : మండలంలోని యానంపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వారంతపు సంతను డిచ్‌పల్లి సొసైటీ చైర్మన్ రాంచందర్‌గౌడ్, వీడీసీ చైర్మన్ అంకం నరహరి ప్రారంభించారు. అనంతరం గ్రామపెద్దలతోపాటు గ్రామస్తులు సంతలో కూరగాయలు, నిత్యావసర వస్తువులు కొనుగోలు చేశారు. వీడీసీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	97,000	వెండి(కిలో)	1,07,000
22 క్యారెట్స్	89,540		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	200
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	18	30	గాజరుగడ్డ	30	60
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	30	50
బీరకాయ	50	70	దోసకాయ	15	30
దొండకాయ	25	50	ఆలుగడ్డ	30	50
బీర్నిసుకాయ	80	130	గోబిగడ్డ	15	30
కాకరకాయ	30	50	గోబిపువ్వు	40	60
వంకాయ	25	50	బీట్‌రూట్	25	50
పాలకూర	80	120	కరివేపాకు	40	60
మెంతికూర	100	140	చామగడ్డ	30	50
కొత్తిమీర	40	60	గోరుచిక్కుడు	50	70
పుదీనా	70	100	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	50	90	మామిడికాయ	30	50

–సుభాష్‌నగర్

సినిమాలు

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)
- స్క్రీన్-1 థగ్‌లైఫ్ -1.25,7.35, 10.40
- స్క్రీన్-2 శ్రీశ్రీశ్రీ రాజావారు-10.40, 4.40, 10.35 - భైరవం-1.40, 7.40
- స్క్రీన్-3 హౌస్‌ఫుల్-5(హిందీ)-10.30, 1.25, 4.30, 7.35, 10.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)
- స్క్రీన్-1 కరాటే కిడ్ లెజెండ్స్-11.00, మిషన్ ఇంపాజిబుల్ (ఇంగ్లీష్)-1.15, భైరవం- 4.45, 10.35, భూల్ చుక్ మాఫ్(హిందీ)- 7.55
- స్క్రీన్-2 హౌస్‌ఫుల్-5(హిందీ)-9.40, 3.40, 7.10, 10.40
- ఫైనల్ డెస్టినేషన్ బ్లడ్‌లైన్స్-1.10
- స్క్రీన్-3 ఫైనల్ డెస్టినేషన్ బ్లడ్‌లైన్స్-11.30
- బద్మాషులు-2.00 ,థగ్‌లైఫ్-4.35, 10.40
- పాడేరు 12 మైలు-8.00
- స్క్రీన్ -4 మిషన్007 - 11.05, హౌస్‌ఫుల్-5బి(హిందీ)- 1.40, శ్రీశ్రీశ్రీ రాజావారు- 5.10, 10.45, ఫైనల్ డెస్టినేషన్ బ్లడ్‌లైన్స్-8.15

లలితామహల్ భైరవం దేవి శ్రీశ్రీశ్రీ రాజావారు

నటరాజ్ హౌస్‌ఫుల్-5(హిందీ) విజయ్ థగ్‌లైఫ్